


www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
సోమవారం | 04 | మే | 2026 | పేజీలు: 08


### పక్కాగా పరేడ్ గ్రౌండ్‌కు
# తరలాలి

**మోదీ సభకు స్వచ్ఛందంగా తరలిరండి**

**బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపు**

**బీజేపీ జిల్లా కార్యాలయ నూతన భవనానికి కేంద్ర మంత్రి భూమిపూజ**





**కరీంనగర్, అక్షిత బ్యూరో :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని జిల్లా పార్టీ నేతలకు ..మిగతా 2లో



# ఆరోగ్యమే
# గొప్ప సంపద

**మానసిక దృఢత్వం కలిగి ఉండాలి**

**కలెక్టర్ చంద్ర శేఖర్**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మనిషికి ఆరోగ్యమే గొప్ప సంపద అని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. శారీరక, మానసిక దృడత్వం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం, ఆరోగ్యం పట్ల ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో అవంతిక కన్స్ట్రక్షన్స్, ఆరోగ్య హాస్పిటల్స్ సహకారంతో ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం నుండి ఏర్పాటుచేసిన 2 కె,5కే ,10 కే రన్ లను జిల్లా ఎస్ పి .శరత్ చంద్ర పవర్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ప్రజల ఆరోగ్య విషయమై ఇలాంటి రన్ లు నిర్వహించడం సంతోషమని అన్నారు. త్వరలోనే యోగా దినోత్సవం రానుందని, ప్రతి ఒక్కరూ ..మిగతా 2లో





### సమస్యల
# సాధనకు కృషి

**డివిజన్ స్థాయిలో 'ప్రజావాణి'**

**ప్రజలకు మరింత చేరువలో సేవలు**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఇకపై డివిజన్ స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు ఆదివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా రేపటి (సోమవారం) నుండి నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం, భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ప్రజావాణి ..మిగతా 2లో

# స్వీయ గణన అవశ్యం

**2027లో ప్రజలు తమ వివరాలు నమోదు చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి, అక్షిత బ్యూరో :** జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వీయ గణన) విధానం ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను తామే నమోదు చేసుకునే సౌకర్యం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ స్వీయ ..మిగతా 2లో





# తూకాల్లో తేడాలుండొద్దు

**పారదర్శకత అవశ్యం: ఎమ్మెల్యే జీఎస్సార్**

**అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట,వెల్లంపల్లి ..మిగతా 2లో

## తూకాల్లో తేడాలుండొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

టేకుమట్ల గ్రామాల్లో పి.ఎ.సి.ఎస్ , ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వారానే లభిస్తుందన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని, తేమ శాతం వచ్చిన తర్వాత మార్కెట్‌కు తరలించి మద్దతు ధర పొందాలన్నారు. తూకం విషయంలో ఎలాంటి లోపాలు జరగకుండా ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.అనంతరం 230 లక్షల రూపాయల నిధులతో మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సంబంధితశాఖ అధికారులు,మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పక్కాగా పరేడ్ గ్రౌండ్‌కు తరలాలి



**మొదటి పేజీ తరువాయి...**

సూచించారు. ఆదివారం ఉదయం నగరంలోని గాయత్రీనగర్ లో బీజేపీ జిల్లా కార్యాలయ నూతన భవన నిర్మాణానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ భూమి పూజ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో గాయత్రి బ్యాంకెట్ హాలులో జిల్లా మండలాధ్యక్షులు, ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల 10న ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోదీ సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ విజయవంతం, జన సమీకరణపై ఆయా నేతలతో చర్చించారు. ఈ సమావేశంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్టీ సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు, గుగ్గిళ్ల రమేశ్, నల్లాల ఒదేలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు కృషి



**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. కలెక్టరేట్‌లో ఇప్పటికే నిర్వహిస్తున్న ప్రజావాణితో పాటు, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. డివిజన్ స్థాయి అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.జిల్లా కేంద్రానికి రాలేని మారుమూల గ్రామాల ప్రజలు తమ సమస్యలను స్థానికంగానే విన్నవించుకునే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.

భూ భారతి, భూ వివాదాలు, విద్యా, వైద్యం, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర పౌర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఆరోగ్యమే గొప్ప సంపద

**మొదటి పేజీ తరువాయి...**

యోగాను దైనందిన జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని, అప్పుడే మన పనులు మనం ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్వర్తించుకోగలుగుతామన్నారు. సమాజంలోని ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉండటమే ముఖ్య ఉద్దేశమని, అలాంటి భావనను ప్రజల్లో తీసుకొచ్చేందుకు ఇలాంటి రన్ లు ఉపయోగపడతాయని అన్నారు. వీటివల్ల మనం ఏ పని చేసినా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని, ఆరోగ్యానికి మించిన గొప్ప సంపద మరొకటి లేదని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఆరోగ్యం విషయమై 5కే, 10 కే, 2 కె రన్ లు నిర్వహించడం సంతోషమని, ఇటువంటి కార్యక్రమాలు జిల్లాలో మరిన్ని నిర్వహించాలని కోరారు. ప్రతి మనిషి జీవితంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని, రోజువారీ కార్యక్రమంలో దీనిని అలవాటు




చేసుకోవాలని, రాష్ట్ర ,జాతీయ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. సొసైటీ ఫర్ తెలంగాణ మగ్గారి శ్రీనివాసరావు, వాకర్స్ అసోసియేషన్ బండారు ప్రకాష్, డాక్టర్ పుల్లారావు ,డాక్టర్ రమేష్, అనితా రాణి ,డిఎస్పి శివరామిరెడ్డి, ఇతర అధికారులు, తదితరులు, ప్రజలు పెద్ద ఎత్తున 10 కే, 5 కే, 2 కే రన్ లో పాల్గొన్నారు . సుమారు వెయ్యి మంది వరకు ఈ రన్ లో పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల సమస్యలను
# సత్వరమే పరిష్కరించాలి

**సిపిఎస్‌ను రద్దు చేయాలి**

**ఒపిఎస్‌ను పునరుద్ధరించాలి**

**టీజీ సీపీఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి**

**రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ,రాష్ట్ర ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి భేటీ**





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** సిపిఎస్ రద్దు చేయాలి, ఓపిఎస్ ను పునరుద్దించడం తో పాటు సీపీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వచ్చినట్లు టీజీ సీపీఎస్ఈయు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి తెలిపారు.ఆదివారం టీజీ సీపీఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ సీఎంఓ పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ,రాష్ట్ర ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి భేటీ అయినట్లు తెలిపారు.ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారన్నారు. సిపిఎస్ ఉద్యోగుల తరపున టీజీ సిపిఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి, టీజీఈ జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జాక్ నాయకులు పాల్గొన్నట్లు వెల్లడించారు.సిపిఎస్ రద్దు చేయాలని ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరుతూ పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించినట్లు తెలిపారు.

పదవీవిరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగుల పిఆర్ఏఎన్ అకౌంట్ లో ఫైనల్ పేమెంట్ సెటిల్మెంట్ జరగకపోవడం తో వారికి రావాల్సిన పెన్షన్ బెనిఫిట్స్ మరియు పెన్షన్ రావడం లేదని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. సీపీఎస్ ఉద్యోగులు చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ తో పాటు ప్రభుత్వం చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ సకాలం లో చెల్లించుట గురించుట గూర్చి వివరించినట్లు వెల్లడించారు.

సీపీఎస్ ఉద్యోగులకు కరువు భత్యం వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలన్నారు.

సీపీఎస్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ ను కేంద్ర ప్రభుత్వ గజెట్ నోటిఫికేషన్ ప్రకారం 14 శాతం కు పెంచుట గురించి వివరించడం తో వివిధ డిమాండ్ల తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్ర లలో సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించారని విషయాన్ని తెలిపినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో టీజీ సిపిఎస్ఈ యు గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్ లు పాల్గొన్నట్లు తెలిపారు.

## స్వీయ గణన అవశ్యం



**మొదటి పేజీ తరువాయి...**

గణన ప్రక్రియమే 10 వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రతి కుటుంబం వినియోగించుకుని తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేయడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు సమాచారం ఖచ్చితత్వం కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

స్వీయ గణన విధానం: ముందుగా వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయాలి. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ( హెచ్ ఎల్ ఓ ) లాగిన్ వద్ద తెలంగాణను ఎంపిక చేసి క్యాప్చర్ నమోదు చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలి. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలి. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలి. వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై అండ్ ప్రొసీడ్ ను క్లిక్ చేయాలి.తరువాత నచ్చిన భాషను ఎంపిక చేసుకుని, జిల్లా, గ్రామం/పట్టణం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలి. మొబైల్‌లో లొకేషన్ ఆన్ చేసి, ఇంటి స్థానం వద్ద (లొకేషన్) రెడ్ మార్క్ సెట్ చేయాలి. ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలి. సబ్మిట్ చేసిన తర్వాత హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి వస్తుంది. దానిని స్క్రీన్ షాట్ తీసుకుని లేదా నోట్ చేసుకునిభద్రపరచుకోవాలి. మే 11 తరువాత గణనాధికారి ఇంటికి వచ్చినప్పుడు ఈ ఎస్ ఈ ఐ డి చూపిస్తే వారు ధృవీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విజ్ఞప్తి చేశారు. మన బాధ్యతగా మన సమాచారం స్వయంగా నమోదు చేసి సమయాన్ని ఆదా చేసుకుందామని ఆయన పిలుపు నిచ్చారు.

## దోపిడి జరిగిన పీఎంజే నగల దుకాణాన్ని సందర్శించిన

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్




**కరీంనగర్ అక్షిత బ్యూరో** కరీంనగర్ లోని జ్యోతినగర్ పీఎంజే జ్యువెలరీ షాపు సిబ్బందిపై దుండగుల కాల్పులు జరిపి నగలు చోరీగురైన ఘటన సమాచారం తెలిసిన వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులతో కలిసి ఘటన స్థలానికి వెళ్లారు. జ్యువెలరీ షాపులోని సీసీ ఫుటేజీని పరిశీలించారు. కాల్పుల ఘటనపై షాపు సిబ్బంది వద్ద ఆరా తీశారు. అసలేం జరిగింది అనే అంశంపై అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత పోలీస్ కమిషనర్ తోపాటు స్థానిక పోలీసులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో కేంద్ర మంత్రి మాట్లాడారు.ఇది అనుకోని దురదృష్ట సంఘటన అని, సీసీ ఫుటేజీ, సిబ్బంది చెప్పిన వివరాలను బట్టి మొత్తం ఐదుగురు దుండుగులు చోరీ చేయడానికి జ్యువెలరీ షాపులోకి వచ్చి కాల్పులు జరిపినట్లు తెలుస్తోందన్నారు. తొలుత ఒక వ్యక్తి వచ్చి 20 గ్రాముల చైన్ కావాలి చూపాలన్న కాసేపటికే మరో ఇద్దరు వచ్చి కొనుగోలు చేసేందుకు గోల్డ్ అభరణాలు చూపాలని సిబ్బందిని కోరగా బంగారు ఆభరణాలు చూపిస్తున్న సమయంలో మరో ఇద్దరు వచ్చి ఐదుగురు కలిసి తుపాకులు చూపించి బెదిరించి అభరాణలను చోరీ చేసేందుకు యత్నించగా అడ్డుకున్న షాపు సేల్స్ మేనేజర్, ఇతర సిబ్బందిపై కాల్పులు జరిపారు. సిబ్బంది చాలా ధైర్యంగా తెగించి అడ్డుకున్నారన్నారు. ఆ క్రమంలోనే వారికి గాయాలు కాగా. ఇప్పటి వరకైతే ప్రాణాపాయం ఏమీ లేదని డాక్టర్లు చెబుతున్నారని చెప్పారు.అయినప్పటికీ బాధితులకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తున్నట్లు తెలిపారు.ఈ ఘటన జరిగే సమాయానికంటే 10 నిమిషాలకు ముందే షాపు సమీపంలోనే అభివృద్ధి పనులను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని వెల్లడించారు.

ఘటన జరిగిన వెంటనే నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తమై కరీంనగర్ ను దిగ్బంధం చేశారని దుండుగులను పట్టుకుంటారనే నమ్మకం ఉందన్నారు. ఏదేమైనా అధికారులు సీసీ ఫుటేజీ పరిశీలిస్తున్నారు. కమాండ్ కంట్రోల్ రూంలోని సీసీ ఫుటేజీ పరిశీలిస్తున్నారని క్లూస్ టీం సిబ్బంది కూడా ఆధారాలు సేకరించి విశ్లేషించనున్నట్లు తెలిపారు.

బాధితుల స్టేట్ మెంట్ తీసుకోవడం జరిగిందని, దొంగ తనం చేయడానికే షాపులోకి చొరబడ్డట్లు స్పష్టం అవుతుందన్నారు. సిబ్బంది అడ్డుకోవడంతో ఒక బ్యాగును ఇక్కడే జార విడువగా ఎంత గోల్డ్, ఇతర అభరణాలు ఎత్తుకెళ్లారనేది పోలీసుల విచారణలో తేలుతుందన్నారు.

## నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పించడమే మా పాలకవర్గం ధ్యేయం

### మేయర్ కోలగాని శ్రీనివాస్.



**కరీంనగర్ అక్షిత బ్యూరో** నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ పాలకవర్గ ద్యేయం అని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో బాగంగా ఆదివారం రోజు 21 వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ వరాల నర్సింగం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెంధర్ రెడ్డి తో కలిసి నగరపాలక సంస్థ 17.20 లక్షల సాధారణ నిధులతో డ్రైనేజీ, సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ భూమి పూజ చేశారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సంధర్బంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో నగరపాలక సంస్థ పరిదిలోని 66 డివిజన్లను అభివృద్ధి చేస్తామన్నారు.శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల డివిజన్లను ప్రాధాన్యత అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అర్బన్ చాలేంజ్ ఫండ్ లో అన్ని డివిజన్లను ప్రాధాన్యతగా తీసుకోని నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించమే తమ పాలకవర్గం ప్రధాన లక్ష్యమన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

---

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల అక్షితబ్యూరో:** సారంగాపూర్ మండల పెంబట్ల గ్రామానికి చెందిన బింగీ మానస రాజేం దర్, పోతారం గ్రామం గణేష్ పల్లి కి చెందిన దండ్ల భూమక్క పోషయ్య, బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన నరుమట్ల రజిత మహేష్ దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.

ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, సర్పంచులు రాధ రాజు, శ్రీనివాస్,హరీష్, సుషీన్, ఎంపిడిఓ సలీం, భీమేష్, కోల శ్రీనివాస్, మల్లారెడ్డి, మండల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల గ్రామ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతినగర్ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్.




**కరీంనగర్ అక్షిత బ్యూరో** నగరంలోని జ్యోతినగర్ కేడీఆర్ పార్కు వద్ద మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి రూ.16 లక్షల సాధారణ నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంఖుస్థాపన చేశారు.కేడీఆర్ పార్కు రెండో గేటు వద్ద సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా బాలల పరిరక్షణ అధికారి సర్వీస్ రిమూవల్..

### ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం.హరీష్ పై అధికార దుర్వినియోగ ఆరోపణలు నిజమని తేలడంతో విధుల నుంచి శాశ్వతంగా తొలగించారు మహిళా ఉద్యోగులపై వేధింపులు, హాజరు రికార్డుల్లో మార్పులు చేయడం, డ్యూటీ విషయంలో ఇబ్బందులు పెట్టడం వంటి పలు ఆరోపణలపై డీసీపీవో హరీష్‌పై ఉన్నతాధికారుల కు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో గతంలోనే 2013 వర్క్‌ప్లేస్ హరాస్మెంట్ చట్టం కింద హరీష్‌కి షోకాజ్ నోటీసులు ఇచ్చిన అధికారులు మొదట మందలించి పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అయితే ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడం తో మళ్ళీ ఫిర్యాదులు అందటంతో కంప్లైంట్స్ కమిటీ సమగ్ర విచారణ చేపట్టింది. ఆయన పై ఆరోపణలు నిజమేనని తేల్చిన కమిటీ జిల్లా అధికారులకు రిపోర్ట్ అందజేశారు. దీంతో కలెక్టర్ సత్యప్రసాద్.. డీసీపీవో హరీష్ బాధ్యతలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, సంబంధిత బాధ్యతలు, రికార్డులను జిల్లా వెల్ఫేర్ అధికారికి అప్పగించాలని ఆదేశించారు.

## జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారి పై లారీ దగ్ధం...



**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల నుండి కరీంనగర్ వైపు మక్కల లోడుతో వెళ్తున్న లారీ కొడిమ్యాల మండలం దొంగలమర్రి సమీపంలోకి వచ్చేసరికి డ్రైవర్ క్యాబిన్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ కిందికి దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. క్షణాల్లోనే మంటలు లారీ ని కమ్మి వేయడంతో పాటు అందులోని మక్కల బస్తాలకు కూడా నిప్పంటుకుంది. దీంతో లారీ పూర్తిగా దగ్ధం అయ్యింది

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్



**జగిత్యాల అక్షితబ్యూరో:**జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు లక్ష్మణ్ కు మేడే వేడుకలలో ఉత్తమ కార్మికుని గా ప్రశంసాపత్రం రాగా సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, ఎయంసి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ ఎయంసి ఛైర్మెన్ లు కొలుగురి దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచ్ పొట్టవతిని సతీష్, ఉప సర్పంచ్ ప్రశాంత్, సీనియర్ నాయకులు బాల ముకుందం మండల సర్పంచుల ఫోరమ్ కట్ట రాజేందర్, డిఈ మిలింద్ ఎమ్మార్వో హకీమ్ ఎంపివొ రవిబాబు, ఎఇ రాజమల్లయ్య, ఆర్ ఐ భూమయ్య, మాజీ సర్పంచ్ బొడ్డుదామోదర్, శేఖర్ రావు, నాగిరెడ్డి గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి భూమారెడ్డి, ఉపసర్పంచ్ ముద్దం మల్లేశం నాయకులు మీస వేణు,శివ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎ ఐ వై ఫ్ 67వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు




**వలిగొండ/ అక్షిత న్యూస్:** అఖిల భారత యువజన సమాఖ్య (ఎ ఐ వై ఫ్) 67వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా, వలిగొండ మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ ప్రాంగణంలో, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు.ఎ ఐ వై ఫ్ యొక్క ఘనమైన చరిత్రను, భగత్ సింగ్ ఆదర్శాల పట్ల దాని అచంచలమైన నిబద్ధతను గుర్తుచేసుకుంటూ, ఉపాధి, విద్య, సామాజిక న్యాయంతో సహా యువత హక్కుల కోసం పోరాడటానికి తమ అంకితభావాన్ని పునరుద్ఘాటించారు.ప్రస్తుత రాజకీయ,ఆర్థిక పరిస్థితులలో యువజన ఉద్యమాలను బలోపేతం చేయవలసిన ప్రాముఖ్యతను ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ నొక్కి చెప్పారు. నిరుద్యోగం, ప్రైవేటీకరణ, అసమానతలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో యువత ఏకమై చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు సల్వాద్రి రవీందర్, బొడిగ సుదర్శన్, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజు, కనక బోయిన నందు, ఎంగోజు ప్రశాంత్, నానచర్ల సాయి నితిన్ పాల్గొన్నారు.వీరందరూ సంస్థ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి మరియు మెరుగైన, సమానత్వంతో కూడిన సమాజం కోసం పోరాటాలను తీవ్రతరం చేయడానికి ప్రతిజ్ఞ చేశారు.

# నిరుద్యోగ యువతకు భరోసా

**వెల్దండలో ప్రారంభమైన..సుంకిరెడ్డి ”ఆరవ - ఉచిత పోలీస్ శిక్షణ” కేంద్రం..**





**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి.** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెల్దండ పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్లో నిర్వహిస్తున్న.ఉచిత ఎస్సై మరియుకానిస్టేబుల్ శిక్షణ తరగతులను ..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు.ప్రారంభోత్సవం అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి అవకాశాలే కీలకమని అన్నారు,అవకాశాల కొరత వల్ల ఎన్నో వారి లక్ష్యాలు మధ్యలోనే ఆగిపోతున్నాయని,“డబ్బుల్లేక చదువు ఆగకూడదు, కోచింగ్ లేక ఎంచుకున్న లక్ష్యాలకు దూరం కాకూడదు అనే సంకల్పంతోనే ఈ ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు,ఈ కేంద్రంలో విద్యార్థులకు సబ్జెక్ట్ బోధనతో పాటు స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్, పరీక్షల ప్రిపరేషన్ అందిస్తామని చెప్పారు,పోలీస్ ఉద్యోగం సాధించాలంటే క్రమశిక్షణ, శ్రమ, నిబద్ధత అత్యవసరమని సూచించారు,మీ విజయం మీ కుటుంబానికి గర్వకారణం కావాలి,మీ సాధన మీలాంటి ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలవాలి అని సూచించారు,అనంతరం అతిథులు మాట్లాడుతు ఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రాలు గ్రామీణ యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని,ప్రత్యేకంగా పేద కుటుంబాల విద్యార్థులకు ఇది ఒక గొప్ప అవకాశం అని,పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా ఆర్థిక ఇబ్బందులను గుర్తించి, మారుమూల గ్రామీణ ప్రాంత యువతకు తమకు దగ్గరగా అందుబాటులోకి సుంకిరెడ్డి తెచ్చిన ఉచిత పోలీస్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ,అందరికి ఆదర్శంగా నిలవాలని సూచిస్తూ,గ్రామాలు తండాలో స్థితిగతులను అర్థంచేసుకుని శిక్షణ శిక్షణ తరగతుల సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తున్న సుంకిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,విద్యార్థులు మాట్లాడుత ఇలాంటి కోచింగ్ కోసం నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అదే తమ ప్రాంతంలో అందుబాటులోకి రావడం చాలా ఉపశమనం కలిగించిందన్నారు,ఈ అవకాశాన్ని వినియోగించుకుని తప్పక ఉద్యోగం సాధిస్తామని తెలుపుతూ, సుంకిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో..సర్పంచ్ కు గన్య నాయక్, రవీందర్,రమేష్ నాయక్,ఉప సర్పంచ్ విజయ్, మాజీ సర్పంచ్ లు నారాయణ,పంతుల నాయక్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా అల్వాల హన్మంతు నియామకం

**జర్నలిస్టు సంఘాల్లో హర్షం.. శుభాకాంక్షలు వెల్లువెత్తిన మీడియా ప్రతినిధులు**



**నిర్మల్ అక్షిత బ్యూరో:--** నిర్మల్ జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా సీనియర్ జర్నలిస్టు, లోక్ జాగరణ్ పత్రిక సంపాదకుడు అల్వాల హన్మంతును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో ఆయన రెండేళ్ల పాటు సభ్యుడిగా కొనసాగనున్నారు.జర్నలిస్టులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తూ మీడియా ప్రతినిధుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సహచర జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా పలుమార్లు ఇదే బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన హన్మంతు, నీతి నిజాయితీలకు మారుపేరుగా గుర్తింపు పొందారు. గత అర్ధ శతాబ్ద కాలంగా జర్నలిస్టు సంఘాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తూ పాత్రికేయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం విశేష కృషి చేసిన అనుభవం ఆయన సొంతం. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు సంఘ నాయకుడిగా మంచి గుర్తింపు పొందిన అల్వాల హన్మంతును మరోసారి అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా ప్రభుత్వం నియమించడం పట్ల జిల్లా, రాష్ట్ర స్థాయి జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘ నాయకులు అల్వాల హన్మంతుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీట్ ప్రవేశ పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు పరిశీలన

**జిల్లా ఎస్పీ డి. జానకి,**






**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** నీట్ ప్రవేశ పరీక్ష సందర్భంగా మహ బూబ్ నగర్ జిల్లా నందు ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల పరీక్షా కేంద్రంలో బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.జానకి, స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా జడ్చర్లలోని ఒక కేంద్రం సహా మొత్తం 12 పరీక్షా కేంద్రాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకు ండా, పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.అలాగే ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, పరీక్షా కేంద్రాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు.ఆదివారం జరుగుతున్న పరీక్ష సందర్భంగా సంబంధిత కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు.ఎస్పీ వెంట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ నిరంతర ప్రక్రియ

# వాయిదాలకే పరిమితమా

**గత రెండున్నర సంవత్సరాల నుంచి అర్హత కలిగిన జర్నలిస్టుల ఎదురుచూపులు**

**స్పష్టమైన విధానాలు అవలంబించక న్యాయస్థానాల్లో చిక్కులు**




వరంగల్, అక్షిత బ్యూరో: నూతన అక్రిడేటేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందంటూ నే నిరంతరం వాయిదా వేస్తున్న ప్రభుత్వం. న్యాయ స్థానానికి వెళ్లిన వారి సమస్యను పరిష్కరించేందుకు అక్కడికే పరిమితం చేసి వారి వాదనలు విని వారికి న్యాయం చేయవలసిన న్యాయస్థానాలు, ప్రభుత్వం తరఫున పోరాడుతున్న న్యాయవ్యవస్థ ఆ దిశగా ఆలోచించాలి కానీ గత రెండు సంవత్సరాల పైగా 2022- 24 వరకు ఇచ్చినటువంటి అక్రిడిటేషన్ 2026 వచ్చి మే నెల గడుస్తున్నా ఇవ్వకపోవడం పట్ల కొత్తగా ఫీల్డ్ లోకి వచ్చిన జర్నలిస్టులు అలాగే గతంలో అవకాశం లేక పొందలేని వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అంతేకాదు 2022లో అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు ఆయా సంస్థల్లో ఉన్నా లేకపోయినా, క్షేత్రస్థాయిలో వారు ఏ రంగంలో ఉన్న మీడియా రంగంలో ఉన్నా లేకపోయినా దానిని ఇంకా రెన్యువల్ చేయించు కుంటూ గత రెండు సంవత్సరాల నుంచి కొత్తవారికి అవకాశం లేక అర్హత లేని వారు కూడా ఉపయోగించుకుంటూ నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, న్యాయస్థానాలు ప్రజా ప్రయోజన వ్యాజ్యం కింద ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతర ప్రక్రియలో భాగంగా న్యాయస్థానంలో ఉన్న వారి విషయం ఎలా ఉన్నా న్యాయపరంగా వారిని పరిగణిస్తూ కొత్తవారికి గత రెండున్నర సంవత్సరాలకు పైగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది న్యాయం కూడా అర్హులైన వారిని గుర్తించకుండా అనర్హులను ఇంకా కొనసాగిస్తూ ఇది ఏ విధమైన న్యాయమో ఇది ఏ విధమైన నిరంతర ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పాలి. వెంటనే న్యాయస్థానంలో ఉన్న చిక్కులను పరిష్కారం చేసి వారి విషయంలో నిర్ణయం తీసుకుంటూ కొత్తవారికి అర్హత మేరకు అప్లై చేసుకున్న దరఖాస్తులను అనుసరించి నూతన అక్రిడేషన్ కార్డులు వెంటనే అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయస్థానాలని కోరుతున్న అర్హత కలిగిన జర్నలిస్టులు. ఇదే సందర్భంలో గతంలో జర్నలిస్టులుగా ఉండి వివిధ రాజకీయ పార్టీల్లో కొనసాగుతూ ప్రభుత్వానికి పార్టీలకు మద్దతిస్తున్న కొంతమంది రాజకీయ నేతలు అక్రిడిటేషన్లు పొంది ఆయా కమిటీల్లో వారి మిత్ర బృందం చేత అధికారులను సైతం మభ్యపెట్టి అర్హత లేకుండా పొందుతున్నారు. అటువంటివి క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో ప్రభుత్వం అభాసపాలు కాకుండా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు మాత్రమే అవకాశం కల్పించాలని వర్కింగ్ జర్నలిస్టులు కోరుతున్నారు.

ఏండ్ల తరబడి క్షేత్రస్థాయిలో పనిచేయకుండా కేవలం యాజమాన్యాలను మంచి చేసుకుని అక్రిడిటేషన్ సమయంలోనే ముందుకొచ్చి అక్రిడేషన్లు పొంది మరల రెండేళ్ల సమయం గడిచే వరకు వారి వారి కార్యకలాపాల్లో బిజీగా ఉండి జర్నలిస్టులకు రావలసిన అవకాశాలు పొందుతూ నిజమైన జర్నలిస్టులకు

గండి కొడుతున్న రాజకీయ నేతలు ప్రజల తరఫున పోరాడుతున్నామని చెప్పు కునే వారు ఉన్నారు. వారిపట్ల జిల్లా అక్రిడేషన్ కమిటీ రాష్ట్ర ఎడిషన్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసి నిజమైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని జర్నలిస్టుల పక్షాన కోరుతున్నాము.

# దొంగతనాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు

**సీఐ చరమందరాజ సరికొత్త ప్రయోగం.**

**పంట పొలాల్లో సోలార్ నిఘా ..**

**దొంగతనాలకు ఇకపై సైరన్ దెబ్బ.**



గరిడేపల్లి అక్షిత ప్రతినిధి... పంట పొలాల్లో దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు హుజూర్నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. ఆదివారం మండలంలోని అప్పన్నపేట గ్రామంలో కీతవారిగూడెం శివారులో ఉన్న బృందావన్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఇటీవల కీతవారిగూడెం అప్పన్నపేట గ్రామ శివారు పంట పొలాల్లో రైతులకు సంబంధించిన మోటర్లు, కేబుల్ వైర్లు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టే భాగంలో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాత్రి వేళ పంట పొలాల్లో యంత్ర పరికరాలు, మోటార్లు, స్టార్టర్ల దొంగతనాలతో బెంబేలెత్తిపోతున్న అన్నదాతలకు సాంకేతికత అండగా నిలిచింది. వరుస దొంగతనాలను అరికట్టేందుకు నేతృత్వంలో పోలీసులు సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ క్షేత్రాల్లో సొంత ఖర్చులతో ప్రత్యేక సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రైతులకు భరోసా కల్పించారు.వ్యవసాయ క్షేత్రాల్లో ఈ వ్యవస్థ పనితీరును సీఐ స్వయంగా రైతులకు వివరించారు. దొంగతనాల భయంతో రాత్రంతా పొలాల వద్దే జాగారం చేయాల్సిన అవసరం ఇకపై ఉండదని ఆయన పేర్కొన్నారు. పోలీసుల చొరవతో ఏర్పాటు చేసిన ఈ సాంకేతిక నిఘాపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లోని రైతులు కూడా తమ పొలాల్లో ఇలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆస్తి నష్టాన్ని నివారించుకోవ చ్చని ఈ సీసీ కెమెరాలు సోలార్ ద్వారా పనిచేసే విధంగా ఏర్పాటు చేసినట్లు సీఐ రైతులకు వివరిం చారు. వ్యవసాయానికి సంబంధించిన మోటర్లు, కేబుల్ వైర్, ట్రాక్టర్ వీల్స్, ట్రాక్టర్ కు సంబంధించిన గొర్రు, కల్టివేటర్లు లాంటి వస్తువులకు భద్రత కల్పించేందుకుగాను ఈ సీసీ కెమెరాలు ఉపయోగప డతాయని ఆయన వివరించారు. స్థానికుల సహకారంతో దొంగతనాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్,, పోలీస్ సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.


# కేంద్రానికి జ్ఞానోదయం కలగాలి.. శ్రీవారి మెట్ల మార్గంలో డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మొక్కు



నర్సంపేట అక్షిత ప్రతినిధి : దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి జ్ఞానోదయం కలగాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన అలిపిరి కాలినడక మార్గంలోని 3,550 మెట్లు ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యం లోని మోకాళ్ల పర్వతం వద్ద డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మోకాళ్లపై మెట్లు ఎక్కి వినూత్నంగా తన మొక్కుబడిని చెల్లించుకున్నారు.అనంతరం డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా బీసీలు తమ హక్కుల కోసం పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వ తీరులో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తక్షణమే కుల గణన చేపట్టి, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేసేలా ఆ ఏడుకొండల వాడు కనువిప్పు కలిగించాలని వేడుకున్నట్లు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా సాగుతున్న పోరాటం విజయవంతం కావాలని, బీసీల చిరకాల స్వప్నమైన రిజర్వేషన్ల సాధన నెరవేరాలని ఆకాంక్షించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి బీసీలకు సామాజిక న్యాయం చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

# పీఎంజే జ్యువెలరీ షాపులో భారీ దోపిడి.

**సిబ్బందిపై కాల్పులు జరిపి నగలు దోచుకెళ్లిన దుండగులు.**



కరీంనగర్ అక్షిత బ్యూరో కరీంనగర్ లోని పీఎంజే జ్యువెలరీ షాపులో జరిగిన దోపిడి ఘటన సంచలనం సృష్టించింది.పట్టపగలే షాపు సిబ్బందిపై కాల్పులకు దిగిబడి నగలు దోచుకెళ్ళిన తీరు తీవ్ర సంచలనంగా మారింది. నగరంలోని పీఎంజే జ్యువెలరీ షాపు లక్ష్యంగా ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ దోపిడీ స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఐదుగురు వ్యక్తులు రెండు బైకులపై షాపు వద్దకు చేరుకుని సాధారణ కస్టమర్లలా లోపలకు వెళ్లి దుకాణంలోని ఓ గోల్డ్ చైన్ కొంటామని చెప్పారు. దీంతో షాపు ఉద్యోగి చైన్ తీసి ఇస్తున్న క్రమంలో చేతులు వెనక్కి కట్టేసి తుపాకులతో బెదిరించి కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో నలుగురు ఉద్యోగులకు గాయాలు కాగా వారిని స్థానిక ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. వీరిలో ఒకరి తలకు గాయం అయినట్లుగా తెలుస్తోంది. నలుగురి పరిస్థితి బాగానే ఉన్నట్లుగా అధికార వర్గాలు చెప్తున్నారు..కేవలం కొద్ది నిమిషాల్లోనే భారీ ఎత్తున బంగారు ఆభరణాలను దోచుకున్న ముఠా, నగలతో అక్కడి నుంచి చాకచక్యంగా పరారైంది. సమాచారం అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు క్లూస్ టీమ్ సహాయంతో ఘటన స్థలంలో ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. షాపులోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. రద్దీగా ఉండే ప్రాంతంలో, అది కూడా పగటిపూట ఇలాంటి ఘోరం జరగడం చూస్తుంటే, దొంగలు పక్కా ప్రణాళికతోనే ఈ దోపిడీకి పాల్పడినట్లు అర్థమవుతోంది. ఈ ఘటనతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పోలీసులు హై అలెర్ట్ ప్రకటించారు. అన్ని జిల్లాలు, కమిషనరేట్ల పరిధిలో చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన రహదారులను దిగ్బంధనం చేస్తున్న పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు.

## వానాల్పాడు శివారులో అక్రమ ఇసుక డంప్‌లపై అధికారుల దాడి

**తహసీల్దార్ ఆదేశాలతో సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా నిల్వ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



**భైంసా, మే 02 (అక్షిత ప్రతినిధి):--** భైంసా మండలంలోని వానాల్పాడు గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లపై రెవెన్యూ అధికారులు శనివారం చర్యలు చేపట్టారు. తహసీల్దార్ వై.వి. శశిభూషణ్ ఆదేశాల మేరకు భైంసా గిర్దావర్ దత్తు తో పాటు వానల్పాడు గ్రామంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లను గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వై.వి. శశిభూషణ్ మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక నిల్వ చేయడం, రవాణా చేయడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మైనింగ్, ఇసుక దందాపై ప్రత్యేక నిఘా కొనసాగు తుందని, ప్రజలు కూడా ఇటువంటి అక్రమాలపై సమాచారం అందించాలని కోరారు.

## హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష.

**ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరి కుంట సుధాకర్ జీ.**




**కరీంనగర్ అక్షిత బ్యూరో** శ్రీ వెంకటేశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సుందరగిరి ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ జీ మాట్లాడుతూ హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల మరియు ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్త య్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి-సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోం దన్నారు. ముఖ్య అతిథి శ్రీ శ్రీ శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి, మహిళా వక్త తిప్పర్తి రమాదేవి లు మాట్లాడుతూ ,సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత న్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించు కోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్, సమితి బాధ్యులు, సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముధోల్ అంగన్వాడీ కేంద్రాల్లో అక్రమాలపై సీఐటీయూ ఆగ్రహం



**అవినీతిపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**నిర్మల్ అక్షిత బ్యూరో:--**ముధోల్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినీతి, అక్రమాలపై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయ కులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముధోల్ పట్టణంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సీఐటీయూ మండల స్థాయి సమావేశంలో ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి. గంగామణి మాట్లాడుతూ, ముధోల్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో తీవ్ర అవినీతి జరుగుతోందని ఆరోపించారు. సీడీపీవో కొంత మంది మధ్యవర్తులను నియమించి అంగన్వాడీ టీచర్లపై ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నా రు. ఈ అక్రమాలకు సంబంధించి తమ వద్ద ఆడియో, వీడియో ఆధారాలు ఉన్నాయని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీ ఉపాధ్యాయినులు సెలవు తీసుకోవాలంటే మధ్యవర్తుల ద్వారా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నదని, చెల్లించిన వారికే హాజరు నమోదు చేసి సెలవులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. చెల్లించని వారిపై వేతన కోతలు, తరచూ తనిఖీలు, మెమోలు జారీ చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపుల ద్వారా కూడా అక్రమ వసూళ్లు జరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కూరగాయలు, ఇతర సరుకుల బిల్లుల పేరుతో ఉపాధ్యాయినుల నుంచి రూ.750 నుంచి రూ.1000 వరకు, ఆయాల నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపిం చారు. సంక్రాంతి, దసరా వంటి పండుగల పేరుతో కూడా వేతనాల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ, చిన్నారులకు అందించాల్సిన పోషకాహారంలో నాసిరకం సరుకులు, చిన్న పరిమాణం గుడ్లు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన ఉపాధ్యాయినులను అధికారులు వేధిస్తున్నారని అన్నారు. చిన్నారుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన అధికారులు అవినీతికి పాల్పడటం ఖండనీయమని పేర్కొన్నారు. ముధోల్, భైంసా ప్రాజెక్టుల్లో జరుగుతున్న అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ ఉపాధ్యాయినులపై వేధింపులు నిలిపివేయాలని, నాణ్యమైన పోషకాహారం సరఫరా జరిగేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ విజయ, నాయకులు సరిత, అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రజియా తదితరులు పాల్గొన్నారు.

# జంకుతండలో గృహ ప్రవేశాలు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**మిర్యాలగూడ మండలం జంకుతండ గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులను షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధి దారులు మాట్లా డుతూ ఎన్నో ఏళ్ల సొంత ఇంటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లా డుతూ ప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనంధాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళలాంటి అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ.. పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నాం న్నారు. ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, అనునిత్యం ప్రజలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , వార్డ్ మెంబర్స్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో

# ఘనంగా స్నాతకోత్సవ వేడుక










## పట్టభద్రులు ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

### కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ

**కోదాడ అక్షిత ప్రతినిధి** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో స్నాతకోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ పాల్గొని, పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, మానవ విలువలతో కూడిన విద్యను, అత్యాధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, భవిష్యత్తును రూపొందించే ఆవిష్కరణలను చేపట్టాలని పట్టభద్రులకు సూచించారు, అలాగే గ్రామీణ స్థాయి నుంచి ఇంజనీరింగ్లో పట్టబద్రులు కావడం ఎంతో గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని పట్టభద్రులకు సూచించారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో సాంకేతిక విద్యను విద్యార్థినులకు అందించాలనే ఉద్దేశంతో కళాశాలను స్థాపించినట్లు వివరించడం జరిగింది. అలాగే పట్టభద్రులకు స్నాతకోత్సవ పట్టాలను కళాశాల చైర్మన్ అందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజీ, లక్ష్మణ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, తల్లితండ్రులు పాల్గొన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్



**కరీంనగర్ అక్షిత బ్యూరో** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ అజయ్ వర్మ,పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో, సుప్రీమ్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివ కుమార్ ప్రారంభించారు. లండన్లో శిక్షణ పొందిన డా.తిరుపతి సిరవేణి ఆధ్వర్యంలో గ్రామస్తులకు బిపి, షుగర్, సిబిపి, ఈసిజి వంటి పరీక్షలు ఉచితంగా చేసి, మందులు అందజేశారు. ఉదయం ప్రారంభమైన ఈ ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనజిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ “న్యాయం, ఆరోగ్యం రెండూ ప్రతి పౌరుడి హక్కు. అని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలనీ, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. సర్పంచ్ అజయ్ వర్మ మాట్లాడుతూ, “ గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తమ పాలకవర్గం కృషి చేయాలనే ఆలోచనతో ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి మా ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని , కరీంనగర్ వెళ్లలేని పేద ప్రజల కోసమే ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా జడ్జి శివకుమార్ ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించడం సంతోషకరంగా, గర్వంగా ఉందన్నారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన సుప్రీమ్ హాస్పిటల్స్ యాజమాన్యానికి, డాక్టర్ తిరుపతి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ లింగంపల్లి నాగరాజు, న్యాయవాదులు తుమ్మ ప్రభాకర్ జేరిపోతుల మహేందర్ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డిలో కార్మికులకు ఈఎస్ఐ డిస్పెన్సరీ త్వరలో ప్రారంభం



**సంగారెడ్డి అక్షిత బ్యూరో :** సంగారెడ్డి పట్టణ, పరిసర ప్రాంతాల పరిశ్రమల కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు ఈఎస్ఐ డిస్పెన్సరీ త్వరలో అందుబాటులోకి రానుంది. టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వినతి మేరకు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి ఈ డిస్పెన్సరీను మంజూరు చేశారు. డిస్పెన్సరీ ఏర్పాటుకు అవసరమైన భవనం కోసం గతంలో జిల్లా కలెక్టర్ను కోరగా, బైపాస్ రోడ్లో ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న వినియోగంలో లేని ఆర్ అండ్ బి క్వార్టర్స్ను కేటాయించారు. ఈ భవనానికి అవసరమైన మరమ్మత్తుల కోసం జగ్గారెడ్డి తన స్వంత నిధుల నుంచి రూ.8 లక్షలు మంజూరు చేశారు. ప్రస్తుతం మరమ్మత్తు పనులు కొనసాగుతుండగా, వాటిని జగ్గారెడ్డి పరిశీలించారు. డిస్పెన్సరీలో 10 పడకల సదుపాయం, సుమారు 20 మంది సిబ్బందితో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే అవసరమైన ల్యాబ్, ఔషధాల ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పక్కా భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. సంగారెడ్డిలోనే ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు కావడం ఆనందదాయకమని, పరిసర ప్రాంతాల్లోని వేలాది పరిశ్రమల కార్మికులకు ఇది ఎంతో ఉపయోగప డుతుందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి, మంత్రి వివేక్ వెంకట స్వామి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్తో పాటు కాంగ్రెస్ నాయకులు జార్జ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..



**మియాపూర్ అక్షిత ప్రతినిధి..** మియాపూర్ డివిజన్ లేక్ వ్యూ ఎన్క్లేవ్ కాలనీ వాస్తవ్యులు సుధీర్ కోకిలాంబ ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువ, పూల మొక్కతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ పెద్దలు హనుమయ్య చౌదరి , ప్రేంచంద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు దొప్పలపూడి వినోద్ చౌదరి,వరుణ్ ,వీరేంద్ర, బాలు తదితరులు పాల్గొని నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రైబల్ మ్యూజియం సందర్శించిన కేయూ ప్రొఫెసర్స్ బృందం....



**భద్రాచలం (అక్షిత ప్రతినిధి):-** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం లో ఉన్న ట్రైబల్ మ్యూజియంను ఆదివారం కాకతీయ యూనివర్సిటీ జంతు శాస్త్రం విభాగం ప్రొఫెసర్ నారాయణ, ప్రొఫెసర్ వెంకయ్య, బోటనీ విభాగము డాక్టర్ కరుణాకర్ రావు డా,ఆశీర్వాదం మ్యూజియంను సందర్శిం చారు. మ్యూజియంలోని ఆదివాసీలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను కళాకృతులను పరిశీలించినారు. మారు మూల ఆదివాసి గిరిజనుల యొక్క పురాతన వస్తువులను సేకరించి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాలకు తెలిసే విధంగా మ్యూజియంలో పొందుపరచడం చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆహార సేకరణకు ఉపయోగించే వస్తువులు నీళ్లకు ఉపయోగించే సొరకాయతో చేసినటువంటి సొరకాయ బుర్రలు బాగున్నాయని, ఆదివాసులు ఆధునిక పోకడలకు పోకుండా పర్యావరణాన్ని కాపాడే వస్తువులను నిత్యజీవితంలో ఉపయోగి ంచుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులను నిరోధించి పర్యావరణాన్ని కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు కోరారు. ఇది నేపథ్యంలో ఆదివాసీల అలవాట్లు, కట్టుబాట్లు పురాత నము, ఆచార వ్యవహారాలు కనుమరుగు కాకుండా భావితరా లకు తెలిసే విధంగా గిరిజనుల పట్ల ప్రేమ అనురాగాలతో వారి జీవన విధానాన్ని తెలియజేయుటకు గిరిజన మ్యూజియమును ఏర్పాటు చేయుటకు కృషిచేసిన ఐటిడి ప్రాజెక్టు అధికారిబి, రాహుల్ ను వారు అభినందించారు.. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్చార్జి వీరాస్వామి, సిబ్బంది మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలి

## భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్...



**భద్రాచలం (అక్షిత ప్రతినిధి ):-** సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని, సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## సంగారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ (యూజీ)

### 2026 పరీక్ష



**సంగారెడ్డి అక్షిత బ్యూరో :** సంగారెడ్డి జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ (యూజీ)--2026 ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు అదనపు కలెక్టర్ పాండు పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తార డిగ్రీ కళాశాల, ఇస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇస్నాపూర్ టీఎస్ఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ పాఠశాల, ఎద్దుమైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలోని కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. కేంద్రాల్లో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పరీక్ష నిర్వహణ విధానం తదితర అంశాలను సమీక్షించిన అదనపు కలెక్టర్ పరీక్ష సజావుగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడిందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 2,772 మంది అభ్యర్థులకు గాను 2,704 మంది పరీక్షకు హాజరుకాగా, 68 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేశాయి. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా కోఆర్డినేటర్ భారతీదేవి పాల్గొన్నారు.

## సమతనగర్ పార్క్ లో వీధిదీపాలను ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ గాంధీ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ పార్క్ లో రూ.2 లక్షల 20 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సమతనగర్ కాలనీ పార్క్ లో రూ.2 లక్షల 20 వేల రూపాయల అంచనావ్యయం తో ఏర్పాటు చేసిన వీధి దీపాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, వీధి దీపాల ఏర్పాటు ద్వారా కాలనీ వాసులకు ,పార్క్ లో రాత్రి వేళ నడక కు వచ్చేవారికి చీకటి సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ప్రయాణం సాగేలా విధి దీపాలు దోహదపడతాయి అని గాంధీ తెలియచేశారు. సమత నగర్ కాలనీ పార్క్ కు కొత్త శోభ వచ్చినది అని ,విధి దీపాల వెలుగులు, ప్రకాశవంతమైన కాంతులు కాలనీ లో విరాజిల్లుతూ కొత్త శోభను సంతరించుకుంది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. .అదేవిధంగా రాత్రి సమ యంలో వాకింగ్ కు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా తోడ్పడుతాయి అని, వాకింగ్ కు వచ్చే వారి కోసం అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,పార్క్ లలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని హైదర్ నగర్ డివిజన్ , శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తాననీ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కాలనీ వాసులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధి మా లక్ష్యం

**రూ.163 లక్షలతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన..**

**వచ్చే ఎన్నికల నాటికి అభివృద్ధిలో కాజీపేటకు నూతన రూపం..**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**





**కాజీపేట్, అక్షిత న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాజీపేట 63వ డివిజన్ పరిధిలో సుమారు రూ.163 లక్షల వ్యయంతో చేపట్టిన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంబంధిత కాంట్రాక్టర్లు పనులను ఆలస్యం చేయకుండా సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అధికారులకు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు.



గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రతి డివిజన్‌లో గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసు కుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల నాటికి కాజీపేటను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి నూతన రూపంలో తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## యువత క్రీడా సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలి

**క్రమశిక్షణ, పట్టుదలే యువతను ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి**

**గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలి**

**వేసవి ఎండల దృష్ట్యా క్రీడాకారులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**స్నేహపూర్వక వాతావరణంలో ప్రతిభను నిరూపించుకోవాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షిత ప్రతినిధి** కొత్తగూడెం : యువత క్రీడా, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలని, అప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదాన్'లో ఆదివారం స్టాలిన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రగతి ప్రీమియర్ లీగ్ సెషన్-2 క్రికెట్ టౌర్నమెంటును కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే యువత జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరిస్తూ మైదానంలో నిజమైన క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున క్రీడాకారులు ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మైదానంలో స్నేహపూర్వక వాతావరణంలో ఆడుతూ ప్రతి ఒక్కరూ తమలోని ప్రతిభను నిరూపించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, యువతలో ఐక్యతను పెంపొందించడానికి దోహదపడతాయని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 50 డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, నిర్వాహక కమిటీ సభ్యులు స్టాలిన్, జేమ్స్, అజయ్, చక్రధర్, బిట్టు, సాయి, అజయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐ ఎన్ టీ యు సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా ఉపాధ్యక్షులు మేకల రాజేందర్





**అక్షిత ప్రతినిధి,కొండమల్లేపల్లి:** కొండమల్లేపల్లి మండల పరిధిలో ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వీట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. కార్మికుల శ్రేయస్సు, వారి అభ్యున్నతే ప్రధాన లక్ష్యమని మేకల రాజేందర్ రెడ్డి కార్మికుల శ్రేయస్సు వారి అభ్యున్నతే తనకు ముఖ్యమని ఐ ఎన్ టి యూ జిల్లా ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ రెడ్డి అన్నారు. ఐ ఎన్ టీ యూ సీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షం లో ఆదివారం కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. కొండమల్లేపల్లి పట్టణంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో 100 కేజీల పెరుగు అందించి మజ్జిగ పంపిణీ చేశారు. ఆదివారం కావడంతో 2500 మంది ప్రజలు, కార్మికులు మజ్జిగను తాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేను ఎల్లవేళలా ముందుంటానన్నారు. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మేకల రాజేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఉపసర్పంచ్ కోడిదల పద్మా వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊటుకూరు వేమన్ రెడ్డి, ఐ ఎన్ టి యు సీ జిల్లా లీగల్ అడ్వైజర్ దుగ్గె వెంకన్న, ఎలిమినేటి సాయి, ముచ్చర్ల కర్నాకర్, ఏరుకొండ రాము,కూన భానుచందర్, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి నారోజు సైదాచారి,బ్రహ్మాచారి, కర్ణకంటి జంగాచారి, ఆదేపు శోభన్, యాదగిరి,శ్రీను, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.